పారిపోయింది కాంగ్రెస్ నాయకులే

• సవాల్‌ను స్వీకరించాం
• మీరెందుకు రాలేదు

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్

మానకొండూర్ రూరల్, మార్చి 13 : 'కాంగ్రెస్ నాయకుల సవాల్ స్వీకరించాం. గురువారం ఉదయం 11 గంటలకు మానకొండూర్ గడి ఎదుట ఉన్న హనుమాన్ ఆలయానికి మానకొండూర్ విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నల్ల గోవింద రెడ్డి, ఉపాధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్ చేరుకున్నాం. కానీ, ఇక్కడికి వచ్చాక ఎవరూ కూడా లేరు. పారిపోయింది కాంగ్రెస్ నాయకులే. ఎందుకు మొహం చాటేశారు' అని మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ నిలదీశారు. మానకొండూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన 25 ఏండ్ల రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు ఏ చిన్న నాయకుడైనా, పెద్ద నాయకుడైనా వ్యక్తిగతంగా విమర్శించలేదన్నారు. తన మాటల్ని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ వక్రీకరించి, తన వ్యక్తిగతంగా విమర్శించడం తగదని సూచించారు. ఇప్పటికైనా గుర్తింపు కోసం పని చేయాలని హితవు పలికారు. మానకొండూర్‌లో ఎమ్మెల్యేతో కలిసి గ్రామ సభను పెట్టాలని, ఎవరు ఏ అభివృద్ధి చేశారో చర్చిద్దామన్నారు. గ్రామ అధ్యక్షుడు పిట్టల మధు, ఏఎంసీ వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు శాతరాజు యాదగిరి, కిరణ్ గౌడ్, శ్రీనివాస్, ఆంజనేయులు, మురళి, సందీప్, రఘు, వెంకట స్వామి ఉన్నారు.

ప్రయోజనాల కోసమే యూడీఐడీ అందజేత

కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, మార్చి 13 : దివ్యాంగులు వివిధ రకాల ప్రయోజనాలు పొందడమే యూనిక్ డిజెబుల్డ్ ఐడెంటిటీ కార్డులు అందజేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వ యోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో యూడీఐడీ కార్డులపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, ఇప్పటికే సదరం సర్టిఫికెట్ ఉన్నవారంతా యూడీఐడీలో దరఖాస్తు చేయాల్సినవసరం లేదని స్పష్టం చేశారు. వారికి ఆన్‌లైన్‌లో కార్డు జనరేట్ చేయబడి పోస్టులో నేరుగా ఇంటికి వస్తుందన్నారు. కొత్తగా సదరం కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు మాత్రమే యూడీఐడీ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. www. swalambancra d.gov.in పోర్టల్‌లో తమ వివరాలతో కూడిన జిరాక్స్ ప్రతులు అప్‌లోడ్ చేయాలన్నారు. మొత్తం 21 రకాల అంగవైకల్యం ఉన్నవారికి కార్డు జారీ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమాధికారి సబిత, డీఆర్డీవో శ్రీధర్, డీఈవో జనార్దన్, ప్రభుత్వాస్పత్రి సూపరెంటెండెంట్ వీరారెడ్డి, నెహ్రూ యువకేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, మీసేవ సెంటర్ల నిర్వాహకులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు పాల్గొన్నారు.

జాతీయ యోగా క్రీడాకారికి కలెక్టర్ సన్మానం

కొత్తపల్లి, మార్చి 13 : కేరళ రాష్ట్రంలోన త్రివేంద్రంలో ఇటీవల నిర్వహించిన జాతీయ సీనియర్స్ యోగాసాన చాంపియన్‌షిప్‌లో ప్రతిభ చూపి క్రీడాకారి ఆమని పటేల్‌ను కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు. సీనియర్ నేషనల్ యోగాసన చాంపియన్‌షిప్‌లో ఆమని పటేల్ ప్రతిభ చూపి ఐదో స్థానంలో నిలిచింది. ఈ మేరకు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కల్వగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. డీవైఎస్‌వో వీ శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతినాయక్, యోగా కోచ్‌లు వి కిష్టయ్య, గుంటి రామకృష్ణ , పీ మల్లేశ్వరి, జే రాజిరెడ్డి పాల్గొన్నారు.

చిన్ననాటి నుంచే ట్రాఫిక్‌పై అవగాహన ఉండాలి

తిమ్మాపూర్, మార్చి 13 : ట్రాఫిక్ నియమాలు ప్రమాదాల నివారణ కోసం పిల్లలకు చిన్ననాటి నుంచే రూల్స్ రెగ్యులేషన్స్ డ్రైవింగ్‌పై అవగాహన అవసరమని కలెక్టర్ పామేల సత్పత్తి అన్నారు. మండల కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో గల పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును ఆమె గురువారం పరిశీలించారు. పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్‌పై పిల్లలకు అవగాహన కలిగించే అన్ని రకాల బోర్డులు, గుర్తులు, సిగ్నల్స్ వంటివి ఏర్పాటు చేయాలని చెప్పారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశా య్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రవాణా శాఖ ఉపకమిషనర్ పురుషోత్తం, డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవీఐ రవికుమార్, తహసీల్దార్ విజయ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కంప్యూటర్లు చోరీ

వీణవంక, మార్చి 13 : మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్లు చోరీకి గురయ్యాయి. కాగా, పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్‌బేగ్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులకు సంబంధించి 11 కంప్యూటర్లు ఉండగా, పాఠశాలకు ఈనెల 8, 9వ తేదీల్లో సెలవులు రావడంతో 11న ఉదయం కంప్యూటర్ ల్యాబ్ ఇన్‌చార్జి వెళ్లి చూడగా, 3 కంప్యూటర్లు లేవు.. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుకరీచ్‌ను పరిశీలించిన ఆర్డీవో

వీణవంక, మార్చి 13 : మండలంలోని కొండపాకలో గత రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఇసుక రీచ్‌ను ఆర్డీవో రమేశ్ స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుకరీచ్‌ను నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్లు, టీఎస్ఎండీసీ ప్రాజెక్ట్ అధికారి జైపాల్‌రెడ్డి, ఆర్ఐ రవి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం

దీక్షకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, మార్చి 13 : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వం ఎటువంటి నోటిఫికేషన్లు ఇవ్వొద్దని గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షకు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ఆర్డినెన్స్ చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయడం మాదిగలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా, నాయకులు ద్యావ శ్రీనివాస్, లింగాల దుర్గయ్య, న్యాతరి శివశంకర్, దోమకొండ మల్లయ్య దీక్షకు మద్దతు తెలిపారు. ఇక్కడ చిలుముల రాజయ్య, గంగాధర రవి, దోమకొండ శ్రీనివాస్, బెజ్జెంకి నరేశ్, గంగాధర కొమురయ్య, మల్లేశం, శంకర్, నరేశ్, లింగయ్య, ఇసాక్, అంజయ్య, లచ్చయ్య, యాదిప్రకాశ్, ఆనందం పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలు

రామడుగు అన్నదానం చేస్తున్న నాయకులు

జమ్మికుంట టౌన్‌లో..

రామడుగు, మార్చి13 : తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు పురస్కరించుకొని మండలంలోని వెలిచాల శివారులోని స్పందన అనాథాశ్రమంలో గురువారం తెలంగాణ జాగృతి నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు మ్యాకల తిరుపతి మాట్లాడుతూ, కవితక్క పుట్టినరోజు సందర్భంగా అనాథ వృద్ధులకు అండగా నిలస్తూ అన్నదానం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గుండేటి తిరుపతి పాల్గొన్నారు.

జమ్మికుంట టౌన్(హుజూరాబాద్ టౌన్), మార్చి 13: జమ్మికుంట పట్టణంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలు గురువారం పట్టణ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొమ్ము నరేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర సామగ్రిని బీఆర్ఎస్వీ నాయకులు పంపిణీ చేశారు. జవాజీ అనిల్, వేల్పుల శ్రీకాంత్, చింతల కౌశిక్, పాతకాల అజయ్, ఓల్లాల శ్రీకాంత్, ఎండీ రెహమాన్, గడ్డం సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో హోలీ

కమాన్‌చౌరస్తా, మార్చి 13 : జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో హోలీ అట్టహాసంగా నిర్వహించగా, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి హాజరై వేడుకలు ప్రారంభించి, మాట్లాడారు. రంగుల రంగుల జీవితాల్లో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనే ఉద్దేశంతో హోలీ పండుగను నిర్వహించుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

తిమ్మాపూర్, మార్చి13: జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికలు, బాలుర గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరానికి గాను 6,7, 8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ సరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేటగిరీల వారీగా ఎంపిక చేస్తారని తెలిపారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమం.. మహిళలకు వరం

తిమ్మాపూర్ రూరల్, మార్చి 13: మండలంలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో గురువారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి వెంకటరమణ హాజరై మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. 180 మంది మహిళలకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి, రక్తహీనత కలి గిన వారికి మందులు పంపిణీ చేశారు. డా.జువేరియా, సుధారాణి తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Parveen D/o Ibrahimmuddin (Old Name), H.No. 10-5-11, B.Y. Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Parveen Sulthana D/o Ibrahimmuddin(New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

తడి,పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి : కమిషనర్

హుజూరాబాద్, మార్చి 13: తడి, పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య సూచించారు. హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని 5, 19వ వార్డుల్లో తడి, పొడి చెత్త విభజనపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఇకాయ్ కార్యవర్గం ఏకగ్రీవం

కలెక్టరేట్, మార్చి 13 : ద ఇన్‌స్టూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ కార్యవర్గాన్ని, ఆ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జీ ఆనంద్‌కుమార్ తెలిపారు. గురువారం నగరంలోని శివ థియేటర్ కాంప్లెక్స్‌లోని ఇకాయ్ భవన్‌లో 2025-26 సంవత్సరానికి సంబంధించి, జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా రామిడి సంతోష్, ఉపాధ్యక్షుడిగా వనపట్ల శేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా బెక్కంటి అజయ్ కుమార్, కోశాధికారిగా కరుకూరి మల్లేశం, విద్యార్థుల శాఖ అధ్యక్షుడిగా గందెశ్రీ శ్రీనివాస్, కమిటీ సభ్యుడిగా మార్గం శ్యాంకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14న ఇకాయ్ జాతీయ ఉపాధ్యక్షుడు డీ ప్రసన్నకుమార్, దక్షణి భారత అధ్యక్షురాలు రేవతి, కేంద్ర కమిటీ సభ్యులు రఘునాథన్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు వెల్లడించారు.

ముగిసిన సెమినార్

కమాన్‌చౌరస్తా, మార్చి 13 : శాతవాహన విశ్వవిద్యాలయంలో రెండు రోజుల సెమినార్ 'డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్-ఏ కీ క్యాటలిస్ట్ ఇన్ సస్టైనబుల్ బిజినెస్ డెవలప్మెంట్' ముగింపు సదస్సు యూనివర్సిటీ సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ యూ ఉమేశ్‌కుమార్, విశిష్ట అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి కే ప్రతాప్‌రెడ్డి, డైరెక్టర్ ఐసీఎస్ఎస్ఆర్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, ఎస్‌యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవి కుమార్, పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్ ఆకుల రవి హాజరయ్యారు. ఈ కార్యక్రమ కన్వీనర్ హరికాంత్ వ్యవహరించగా, కార్యక్రమంలో డాక్టర్ ఈ మనోహర్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ వర ప్రసాద్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ తిరుపతి, నరేశ్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

కమాన్‌చౌరస్తా, మార్చి 13 : జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సిల్వర్ జోన్ ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ ఒలంపియాడ్‌లో ఎనిమిది బంగారు, ఐదు రజత పతకాలు సాధించి ప్రతిభ చూపినట్లు విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సొగాని పేర్కొన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఈ స్నేహిత్ వర్మ, పీ హాసిని, పీ శాన్వి, ఎస్ శివస్మరణి, అమృత మిస్త్రీ, హర్జిత్ కౌర్, జీ అథితి, వైశాలి, ఏ సాహస్ బంగారు పతకాలు, జే అద్వైత్, జీ మిలిని వైశాలి, జీ కార్తీక వైశాలి, టీ భవిష్య, నితీష్ కుమార్ మిస్త్రి రజత పతకాలు సాధించారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందిచారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో లక్ష్య సాధనకు కృషి

రామడుగు, మార్చి13 : ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో లక్ష్య సాధనకు కృషి చేయాలని ప్రముఖ రచయిత, గాయకుడు డీ రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది రోజులుగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నుల అందజేశారు. ఎంఈవో అంబటి వేణుకుమార్, ప్రధానోపాధ్యాయుడు పద్మజ, పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

మానకొండూర్ రూరల్, మార్చి 13: మండలం చెంజర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు హమ్ స్వచ్ఛంద సంస్థ సభ్యుడు నక్క రాఘ వేందర్ రావు కూతురు నక్క జ్ఞానతిక జన్మదినంను పురస్కరించుకొని పరీక్షా సామగ్రిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదవాలనీ, అప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.

జాతీయ సదస్సు కరపత్ర ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్, మార్చి 13: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహిచనున్న జాతీయ సదస్సు కరపత్రాన్ని శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఉమేశ్ కుమార్ గురువారం కరీంనగర్‌లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదస్సు సమన్వయకర్త డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్– 2047 లక్ష్య సాధనలో భాగంగా భారతీయ ఉన్నతవిద్య మరింత స్థితి స్థాపకంగా, విద్యార్థి కేంద్రంగా ఉండేందుకు కావాల్సిన నైపుణ్యాలు, సాంకేతికత, నూతన ఆవిష్కరణలపై ఈ సెమినార్‌లో చర్చించనున్నారని తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్, విద్యార్థులు చైతన్య పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

గంగాధర, మార్చి 13 : ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ స్కీంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ రవీందర్ అన్నారు. గురువారం గంగాధర సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లతో మాట్లాడి ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించారు. వెంచర్ల యజమానులకు ఎల్ఆర్ఎస్‌పై వివరించాలని సూచించారు. ఈ నెల 31 వరకు ఎల్ఆర్ఎస్ చేయించుకుంటే ప్రభుత్వం 25 శాతం రాయితీని ఇస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ అబ్జల్ నూర్‌ఖాన్, కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

వర్గీకరణ అమలయ్యే వరకు దీక్షలు

వీణవంక, మార్చి 13: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ప్రభుత్వం ఉద్యోగ భర్తీని చేపట్టాలని ఎమ్మెస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి అంబాల మధునయ్య అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మోరె అరుణ్‌కుమార్, అధికార ప్రతినిధి అంతడుపుల సంపత్ తదితరులున్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన

విద్యానగర్, మార్చి 13 : ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కరీంనగర్‌లో ప్రభుత్వ దవాఖాన, వెంకటేశ్వర కిడ్నీ సెంటర్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ రఘురామన్, యురాలజిస్టు యాకయ్య మాట్లాడుతూ, కిడ్నీ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసే వీలుం టుందన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీనా, డాక్టర్లు సాయిని నరేందర్, రవికాంత్, సుమన్ పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో ఘనంగా వీడ్కోలు

రామడుగు, మార్చి13 : మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ హైస్కూల్లో గురువారం తొమ్మిదో తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఎదుగుదల సాధరణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

చిగురుమామిడి, మార్చి 13 : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపా ల్ హర్జిత్ కౌర్ సూచించారు. మండలంలోని చిన్న మూల్కనూర్ మోడల్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శంకరపట్నం, మార్చి 13: మండలంలోని ప్రాథమిక పాఠశాల లో గురువారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. వేడుకలకు ఎంఈఓ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా లక్ష్మీ నారాయణ హాజరై ప్ర సంగించారు. హెచ్ఎం లక్కాకుల కోటేశ్వర్‌రావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం విష్ణుకుమార్ పాల్గొన్నారు.

చొప్పదండి, మార్చి 13 : రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల వార్షికో త్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో ఫలితాలను సాధించాలని అందుకు ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని సూచించారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా వినోద్‌కు అదనపు బాధ్యతలు

కలెక్టరేట్, మార్చి 13 : ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా డా.అజ్మీరా వినోద్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు విడుదల చేయగా, ఆయన ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. డా.వినోద్‌కుమార్ ప్రస్తుతం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఇప్పటివరకు ఈడీగా కొనసాగిన నాగార్జున ఉద్యోగోన్నతిపై హైదరాబాద్‌కు వెళ్లగా, ఈ స్థానం ఖాళీ అయింది. దీంతో, అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నిరంతర సాధన ద్వారా సివిల్స్ సాధ్యం

కమాన్‌చౌరస్తా, మార్చి 13 : నిరంతర సాధన, కఠోర శ్రమ ద్వారా సివిల్స్ సాధ్యమని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ పేర్కొన్నారు. కళాశాల కెరీర్ గైడెన్స్ విభాగం ద్వారా కావేరి సీడ్స్ కంపెనీ సౌజన్యంతో అప్టెక్ సహకారంతో 'సివిల్ సర్వీసెస్, కాంపిటేటివ్ పరీక్షల' అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కే రామకష్ణ మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ సాధనకు విద్యార్థులు డిగ్రీ స్థాయి నుంచే నిరంతర శ్రమతో కఠోరమైన దీక్షతో సాధన చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ కే సుధాకర్ మాట్లాడుతూ, పట్టుదల, నిరంతర కార్యదీక్షతో విద్యార్థులు ముందుకు సాగితే సాధ్యం కానిది లేదన్నారు. ఆప్టెక్ జాబ్స్ ప్లెస్ ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీనివాస రావు హాజరైన విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌పై అవగాహన కలిగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ టీ రాజయ్య, నితిన్ పాఠక్, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ హర్జోత్ కౌర్, టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి, అటానమస్ కోఆర్డినేటర్ వంగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

గంగాధర, మార్చి 13 : మండలంలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి పంటలకు సాగునీటిని విడుదల చేసి, ఆదుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్ రావు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ అనుపమకు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను మండలానికి ఒక్క గ్రామంలో కాకుండా, అన్ని గ్రామాల్లో అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇక్కడ నాయకులు కంకణాల విజేందర్ రెడ్డి, వేముల దామోదర్, మడ్లపల్లి గంగాధర్, రామిడి సురేందర్, ముక్కెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, తడిగొప్పుల రమేశ్, దోమకొండ మల్లయ్య, మామిడిపల్లి అఖిల్, సుంకే అనిల్, జలెందర్ రెడ్డి పాల్గొన్నారు.

చింతకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

కొత్తపల్లి, మార్చి 13 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కిల్ డెవలప్‌ంట్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చింతకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీడ్ బాల్ తయారీ, వర్మి కంపోస్ట్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శోభారాణి మొక్కల పెంపకం, అవశ్యకతపై వివరించారు. సైన్స్ ఉపాధ్యాయిలు రజిత, శ్రీహర్ష, నలుమాచు చంద్రశేఖర్ విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌తో కలిగే ఉపయోగాలను తెలిపారు. అనంతరం వర్మి కంపోస్ట్ తయారీ విధానం, ఉపయోగంపై రిసోర్స్ పర్సన్ కేఎస్ అనంతాచార్య వివరించారు. మాడిశెట్టీ గోపాల్ సీడ్స్ బాల్ ఆవశ్యకతను తెలిపి పిల్లలచే వాటిని తయారు చేయించారు.

పెండింగ్ ఎక్స్‌గ్రేషియా బిల్లులు విడుదల చేయాలి

గన్నేరువరం, మార్చి 13 : గీత కార్మిక కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా బిల్లులను వెంటనే చెల్లించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. 20 నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే గీత కార్మికులకు సేఫ్టీ కిడ్స్ అందజేయాలని, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

శంకరపట్నం, మార్చి 13 : మండలంలోని వంకాయగూడెం గ్రామంలో ఓ కిరాణా షాపులో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన బూర్ల లక్ష్మి గ్రామంలో కిరాణా, టీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది. బుధవారం సాయంత్రం మహిళా సంఘం సభ్యలకు చెందిన డబ్బులు అదే షాపు కౌంటర్‌లో పెట్టి ఇంటికి వెళ్లింది. ఉదయం వచ్చి చూడగా షాపు తాళం పగులగొట్టి లోపల ఉన్న వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. కౌంటర్‌లో దాచిన రూ.12 వేలు మాయం అయ్యాయి. సంఘటనా స్థలానికి పోలీసులు వచ్చి వివరాలు నమోదు చేసుకున్నారు. బాధితురాలు లక్ష్మి కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సీపీని కలిసిన ఎంఐఎం నేతలు

కలెక్టరేట్, మార్చి 13 : నూతన పోలీస్ కమిషర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలంను ఎంఐఎం నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆపార్టీ నగర శాఖ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయంలో సీపీని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. సిపిని కలిసిన వారిలో ఎంఐఎం నాయకులు అబ్బాష్ షమీ, బర్కత్ అలీ, హపీజ్ సయ్యద్ ఖాద్రీ, సమరుద్దీన్, ఇబ్రహీం శర్ఫుద్దీన్, అఖిల్ ఫిరోజ్, అలీబాబా, అజర్ ఉన్నారు.

జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం

మానకొండూర్ రూరల్, మార్చి 13: బడ్జెట్ సమావేశాల నుంచి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమనీ, మానకొండూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం రాత్రి బడ్జెట్ సమావేశాల నుంచి సస్పెన్షన్‌కు నిరసనగా మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లెమీది చౌరస్తాలో ప్రభుత్వ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రామ అధ్యక్షుడు పిట్టల మధు, నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గుర్రం కిరణ్ గౌడ్, సందీప్, వెంకటస్వామి, దండు రాములు పాల్గొన్నారు.

డ్రైవర్ పై కేసు నమోదు

చిగురుమామిడి, మార్చి 13: మండలంలోని సీతారాంపూర్ గ్రామ శివారు గ్రానైట్ లారీ అజాగ్రత్తగా నడపడంతో లారీపైన ఉన్న బండరాయి రోడ్డు పక్కన పడడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఎస్ఐ బండి రాజేశ్ తెలిపారు. లారీ ఓనర్ దుండగుల శివకుమార్ దరఖాస్తు మేరకు లారీని అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ అరుణ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని బొమ్మనపల్లి క్వారీ నుంచి కరీంనగర్ వైపు గ్రానైట్ లారీ వెళ్తుండగా, సీతారాంపూర్ గ్రామ శివారులో లారీ పైనుంచి బండరాయి రోడ్డు పక్కన పడిపోయిందని తెలిపారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

హుజూరాబాద్ టౌన్, మార్చి 13: గురువారం పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో టౌన్ సీఐ తిరుమల గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సరైన పత్రాలు లేని వారిపై కేసులు నమోదు చేశారు.

ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌పై అవగాహన

తిమ్మాపూర్ రూరల్, మార్చి 13 : మండలంలోనివాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఇన్‌స్టూట్ ఆఫ్ టూల్ డిజైన్, సూక్ష్మ చిన్న, మధ్యంతర పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఎంఎస్ ఎంఈ) కరీంనగర్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో బీటెక్ మూడు, నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నవ కల్పనలతో నూతన సంస్థలను స్థాపించుటకు కృషి చేయాలని ఉద్బోధించారు. విద్యార్థులకు ఐడియా జనరేషన్, ఐడియా ఇంప్లిమెంటేషన్, టూల్ డిజైన్, ప్రొడక్ట్ డెవలప్మెంట్, ఫైనాన్షియల్ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఈడీసీసెల్ కోఆర్డినేటర్ బీ రామ్మోహన్ రెడ్డి , కోకో ఆర్డినేటర్ ఎం భరత్ వివిధ విభాగధిపతులుపాల్గొన్నారు.

రంజన్ల పంపిణీ

విద్యానగర్, మార్చి 13 : మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కూలీ పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి శ్రీవాణి పుట్టిన రోజు సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రంజన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వంద మంది కుటుంబాలకు రంజన్లు పంపిణీ చేశారు. చకిలం స్వప్న, శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల గోదాం తనిఖీ

కలెక్టరేట్, మార్చి 13 : కలెక్టరేట్ సమీపంలోని ఎల్క్ట్రానిక్ వోటింగ్ మెషిన్ల భద్రతా గోదాంను అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ గురువారం తనిఖీ చేశారు. గోదాం వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దివ్యాంగుల పాఠశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్

తిమ్మాపూర్ రూరల్, మార్చి 13 : మండలంలోని మహాత్మానగర్లో స్వతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న మానసిక దివ్యాంగుల పాఠశాలకు క్యూ ఆర్ఏ ఢిల్లీ సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఐఎస్‌వో సర్టిఫికెట్లు అందుకున్నట్లు పాఠశాల చైర్మన్ మాజీ శాస నసభ్యుడు చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఢిల్లీ సంస్థ పాఠశాలకు అన్ని రకాలుగా పరిశోధనలు చేసి, ఐఎస్‌వో సర్టిఫికెట్ అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సర్టిఫికెట్ తో దేశ విదేశాల్లో పాఠశాలకు పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గుర్రం కోమిరెల్లా రెడ్డి, మధుసూదన్ రావు, గాజుల భగవాన్ నేత, జాప వెంకటరమరెడ్డి, నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సతీష్, రమేశ్ పాల్గొన్నారు.